


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
బుధవారం
02-04-2025
పేజీలు: 02



## మా భూమి మా హక్కు

హెచ్‌సీయూలో విద్యార్థుల ఆందోళన ఉధృతంగా సాగుతున్నది. తరగతులను బహిష్కరించి మెయిన్ గేట్ వద్దకు భారీ ర్యాలీగా తరలి వచ్చి అక్కడే బైఠాయించి కాంగ్రెస్ పాలనకు, సీఎం రేవంత్‌రెడ్డి నియంతృత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హెచ్‌సీయూ నుంచి పోలీసులు వెళ్లిపోవాలంటూ నినదించగా పోలీసులు, విద్యార్థులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయగా విద్యార్థులను వర్సిటీలోకి నెట్టేసి ప్రధాన గేట్ మూసేయగా.. వారు విశ్వవిద్యాలయం లోపల టెంట్ వేసుకొని ఆందోళన కొనసాగిస్తున్నారు.




## లాభాల్లో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 350 పాయింట్లు జంప్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ సూచీలు లాభాల్లో ట్రేడవుతున్నాయి.కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోలుకు దిగడంతో సూచీలకు కలిసొచ్చింది. దీంతో మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 150 పాయింట్లు లాభంతో.. నిఫ్టీ 23,200 పైన ట్రేడింగ్ మొదలుపెట్టింది.ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ (Sensex) 328 పాయింట్లు లాభంతో 76,372 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ (Nifty) 92 పాయింట్ల లాభంతో 23,258 వద్ద ఉన్నాయి.




## నేడు ఆర్సీబీ vs గుజరాత్

ఐపీఎల్ 2025లో భాగంగా ఈ రోజు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడుతున్నాయి. వరుసగా రెండు మ్యాచ్‌లు బయట ఆడిన ఆర్సీబీ.. ఈ మ్యాచ్ మాత్రం తన హోం గ్రౌండ్ చిన్నస్వామిలో ఆడనుంది. వరుస విజయాలతో ఫుల్ జోష్‌లో ఉన్న ఆర్సీబీ.. గుజరాత్‌పై మూడో మ్యాచ్‌లోనూ విజయం సాధించాలని ఉవ్విళ్లూరుతోంది.బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా ఈ రోజు రాత్రి 7:30 గంటలకు ఐపీఎల్ 2025 14వ మ్యాచ్ జరగనుంది. ఆతిథ్య రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జట్ల మధ్య జరిగే మ్యాచ్ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాచ్ లైవ్‌ను జియో హాట్ స్టార్, స్టార్ స్పోర్టస్‌లో వీక్షించొచ్చు.

ఆర్సీబీ vs గుజరాత్ హెడ్ టు హెడ్ రికార్డ్స్

ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు కేవలం ఐదు మ్యాచ్‌లలోనే తలపడ్డాయి. అందులో ఆర్సీబీనే పైచేయిగా నిలిచింది. ఈ రెండు జట్లు ఐదు మ్యాచ్‌లు ఆడితే అందులో ఆర్సీబీ మూడు గెలవగా, గుజరాత్ రెండు మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఈ రెండు జట్లు చివరగా ఆడిన మ్యాచ్‌లో ఆర్సీబీ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది.




# లక్నో బౌలర్ ఓవరాక్షన్..

భారీ షాకిచ్చిన బీసీసీఐ

లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ రాఠీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) గట్టి షాకిచ్చింది. వికెట్ తీసిన సంబరంలో 'అతి' చేసినందుకు గానూ జరిమానా విధించింది. మ్యాచ్ ఫీజులో 25 శాతం మేర కోత వేయడంతో పాటు.. అతడి ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్‌ను జత చేసింది. అసలేం జరిగిందంటే.. ఐపీఎల్-2025లో భాగంగా లక్నో మంగళవారం పంజాబ్ కింగ్స్ (Punjab Kings)తో మ్యాచ్ ఆడింది. ఏకనా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన లక్నో తొలుత బ్యాటింగ్ చేసింది. ఐడెన్ మార్క్రమ్ (18 బంతుల్లో 28), నికోలస్ పూరన్ (30 బంతుల్లో 44), ఆయుశ్ బదోని (33 బంతుల్లో 41), అబ్దుల్ సమద్ (12 బంతుల్లో 27) రాణించారు. అర్ష్‌దీప్ సింగ్‌కు మూడు వికెట్లు ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో లక్నో జట్టు ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులు స్కోరు చేసింది. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ మూడు వికెట్లతో మెరవగా.. లాకీ ఫెర్గూసన్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కో యాన్సెన్, యజువేంద్ర చహల్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

ప్రియాన్ష్ ఆర్య విఫలం

ఇక లక్ష్య ఛేదన మొదలుపెట్టిన కాసేపటికే పంజాబ్.. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య వికెట్ కోల్పోయింది. లక్నో స్పిన్నర్ దిగ్వేశ్ రాఠీ అవుట్ సైడ్ ఆఫ్ దిశగా.. సంధించిన షార్ట్ బంతిని ఆడే క్రమంలో బ్యాట్ టాప్ ఎడ్జ్‌కు తగిలింది. అయితే, షాట్ సరిగ్గా కనెక్ట్ కాకపోవడంతో గాల్లోకి లేచిన బంతిని.. మిడాన్ నుంచి పరిగెత్తుకుని వచ్చిన ఫీల్డర్ శార్దూల్ ఠాకూర్ ఒడిసిపట్టాడు.

రాఠీ 'ఓవరాక్షన్'

ఈ క్రమంలో మొత్తంగా తొమ్మిది బంతులు ఎదుర్కొన్న ప్రియాన్ష్ 8 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పెవిలియన్ చేరాడు. అయితే, అతడు క్రీజు వీడుతున్న సమయంలో దగ్గరికి పరిగెత్తుకు వచ్చిన దిగ్వేశ్ రాఠీ 'ఓవరాక్షన్' చేశాడు. పుస్తకంలో అతడి పేరును రాసుకుంటున్నట్లుగా వికెట్ తీసిన ఆనందాన్ని సెలబ్రేట్ చేసుకున్నాడు.

## పెన్షన్ డబ్బులతో పరారైన సచివాలయం ఉద్యోగి



ఎన్టీఆర్ జిల్లా కంచికర్ల-3 సచివాలయంలో పనిచేస్తున్న తోట అరుణ్ కుమార్ పెన్షన్ డబ్బులతో పరారు. మార్చి 29న బ్యాంకు నుండి రూ.48.35 లక్షలు డ్రా చేసి తోటి సచివాలయ సిబ్బందికి రూ.40.85 లక్షలు ఇచ్చి, మిగతా రూ.7.50 లక్షలు తన దగ్గరే ఉంచుకున్న తరుణ్ కుమార్. మంగళవారం ఉదయం పెన్షన్ పంపిణీ చేసేందుకు తరుణ్ కుమార్ రాకపోవడంతో, పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంపీడీవో తరుణ్ కుమార్ గతంలోనూ ఇలాగే రూ.2 లక్షల పెన్షన్ డబ్బుతో పారిపోతే సస్పెండ్ చేశారని, డబ్బు జమచేయడంతో తిరిగి విధుల్లోకి తీసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్న సచివాలయ సిబ్బంది

## సతీమణికి పట్టుచీర కొన్న సీఎం చంద్రబాబు

బాపట్ల జిల్లా కొత్తగొల్లపాలెంలో పింఛన్ల పంపిణీకి వచ్చిన సీఎం చంద్రబాబు ప్రజావేదిక సమీపంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా మహిళల ఉత్పత్తుల స్టాళ్లు పరిశీలించారు.చీరాల పట్టుచీరలు ఆయనను ఆకర్షించాయి. తన సతీమణి భువనేశ్వరి కోసం జాండ్రపేటకు చెందిన చేనేత కార్మికురాలు, పొదుపు సంఘం సభ్యురాలు చింతం మయూరి నుంచి రూ.12 వేలు చెల్లించి పట్టుచీర కొన్నారు. వ్యాపారం బాగా చేసి నెలకు కనీసం రూ.40 నుంచి 50 వేలు సంపాదించాలని ఆమెకు సూచించారు.




## మన ఫార్మా లాభాల్లో 10% కోత?

అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 74.50 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్సు 3,160 డాలర్ల మార్క్‌ను దాటి ట్రేడవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 85.73 వద్ద ప్రారంభమైంది. అమెరికా మార్కెట్లు మంగళవారం మిశ్రమంగా ముగిశాయి. ఎస్అండ్‌పీ సూచీ 0.38 శాతం, నాస్‌డాక్ 0.87 శాతం లాభపడగా.. డౌజోన్స్ స్వల్ప నష్టంతో ముగిసింది. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి.

# రష్యాలో కొవిడ్ తరహా మిస్టరీ వైరస్?



రష్యాలో (Russia) అంతుచిక్కని వైరస్ (Mystery Virus) విజృంభిస్తున్నట్లు పలు వార్తాసంస్థలు పేర్కొంటున్నాయి. అక్కడి ప్రజలు తీవ్రమైన శ్వాసకోస సంబంధిత వ్యాధులతో..దీర్ఘకాలిక జ్వరంతో బాధపడతున్నారని వార్తలు వస్తున్నాయి. వైరస్ కారణంగా వారు దగ్గుతున్నప్పుడు రక్తం పడుతోందనే నివేదికలు ప్రపంచ దేశాల్లో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. రష్యాలో మిస్టరీ వైరస్ విజృంభిస్తోందని మార్చి 29న పలు వార్తాసంస్థలు పేర్కొన్నాయి. పలు నగరాల్లో ప్రజలు వారాలతరబడి జ్వరం, ఒళ్లు నొప్పులు, తీవ్ర దగ్గుతో బాధపడుతున్నారని.. ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోందని నివేదికలు వెలువడ్డాయి. అయితే కొవిడ్ టెస్టులు చేసినప్పుడు నెగిటివ్ వచ్చిందని.. ఇది మరో కొత్త వైరస్ అయి ఉం టుందని అభిప్రాయం వ్యక్తంచేశాయి. రష్యాకు చెందిన అలెగ్జాండ్రా అనే మహిళ ఐదు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతుందని.. కొన్ని రోజులకు దగ్గుతున్న సమయంలో రక్తం పడుతున్నట్లు తెలిపిందని నివేదికలు వెల్లడించాయి. ఎన్ని మందులు వాడినప్పటికీ తగ్గుదల కనిపించట్లేదని ఆందోళన వ్యక్తంచేశాయి. ఇటువంటి అనేక ఇతర కేసుల గురించి వివరించాయి. మరికొందరు నెటిజన్లు తాము తీవ్రమైన రక్తంతో కూడిన దగ్గుతో బాధ పడుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

అవన్నీ తప్పుడు ప్రచారాలు..

కాగా ఈ నివేదికలను రష్యన్ అధికారులు ఖండించారు. తాము జరుపుతున్న పరీక్షల్లో దేశంలో ఎలాంటి నూతన వ్యాధి కారకాలు బయటపడలేదని.. కొత్త వైరస్ వ్యాపించినట్లు ఎటువంటి ఆధారాలు లేవని వెల్లడించారు. రకరకాల వదంతులు, తప్పుడు ప్రచారాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నప్పటికీ అందులో నిజం లేదన్నారు. నివేదికల్లో పేర్కొన్న మహిళకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమెకు మైకోప్లాస్మా న్యుమోనియా ఉన్నట్లు నిర్ధరించారని తెలిపారు.



## లొకేషన్‌లో ఆయన్ని చూస్తే భయమేసింది

సన్నీడియోల్ కథానాయకుడిగా టాలీవుడ్ డైరెక్టర్ మలినేని గోపీచంద్ దర్శకత్వం వహించిన బాలీవుడ్ 'జాట్' చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈసినిమాలో నటి రెజీనా కసాండ్రా కీలక పాత్ర పోషిస్తున్నది. ఇటీవల ముంబయ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఇందులోని తన పాత్ర గురించి, 'జాట్' సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది రెజీనా. ' 'జాట్'లో నా పాత్ర పేరు భారతి. ఇలాంటి పాత్రను పోషించడం నా కెరీర్‌లో ప్రథమం. తెరపై నన్ను చూసి ఆశ్చర్యపోతారు. ఇదొక విభిన్నమైన కథ. ఒక్క రాత్రిలో జరిగే పెను విస్ఫోటనం అని చెప్పొచ్చు. సన్నీడియోల్ నట విశ్వరూపం చూస్తారు. లొకేషన్‌లో ఆయన పెర్ఫార్మెన్స్ చూసి నిజంగా భయమేసింది. ఇక ఆడియన్ ఎలా ఫీలవుతారో అర్థం చేసుకోండి. దేవుడు దిగి వస్తే.. అన్నట్టుగా ఉంటుం ది ఆయన పాత్ర. ఇంతకంటే ఈసినిమా గురించి చెప్పకూడదు. డైరెక్టర్ మలినేని గోపీచంద్‌కి బాలీవుడ్‌లో పెద్ద బ్రేక్ ఈ సినిమా.' అని చెప్పింది రెజీనా.

# విద్యార్థి తండ్రితో టీచర్ ఎఫైర్.. చివరికి ఏమైందంటే..!

పది మందికి ఆదర్శంగా ఉండాల్సిన విద్యావంతులే గాడి తప్పుతున్నారు. కావాలనే ఇలా చేస్తున్నారో..? లేదంటే పరిస్థితుల ప్రభావమో తెలియదు గానీ.. వక్రమార్గం పడుతున్నారు. తాజాగా బెంగళూరులో వెలుగుచూసిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఆమె ఒక విద్యావంతురాలు. అంతేకాదు. ఒక స్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పని చేస్తోంది. సులువుగా డబ్బులు ఎలా సంపాదించాలని అనుకుందో.. ఏమో తెలియదు గానీ.. విద్యార్థి తండ్రితో ఎఫైర్ పెట్టుకుంది. అనంతరం బ్లాక్ మెయిల్‌కి దిగింది. రూ.లక్షల్లో డబ్బులు గుంజుంది. మరింత డబ్బు కోసం నీచానికి ఒడిగట్టింది. చివరికి పాపం పండి కటకటాల పాలైంది. పోలీసుల కథనం ప్రకారం_ _ _ 2023లో పశ్చిమ బెంగళూరు పరిసరాల్లో నివసిస్తున్న ఒక వ్యాపారి తన భార్య, ముగ్గురు కుమార్తెలు, ఐదేళ్ల కొడుకును తీసుకుని ప్రీ-స్కూల్‌కు తీసుకెళ్లి చేరిపించారు. అడ్మిసన్ సమయంలో శ్రీదేవి రుడగి (25) అనే



టీచర్_ _ _ వ్యాపారి దగ్గర ఫోన్ నెంబర్ తీసుకుంది. అతడితో రోజు ఫోన్ మాట్లాడుతూ ప్రారంభించింది. అంతేకాకుండా మొబైల్ నెంబర్లు మార్చి.. ప్రత్యేకంగా ఫోన్‌లో మాట్లాడటం మొదలుపెట్టారు. సందేశాలు, వీడియో కాల్స్ చేసుకోవడం జరుగుతోంది. అంతటితో ఆగకుండా వ్యక్తిగతంగా కలుసుకునేంత వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలోనే వ్యాపారి నుంచి రూ.4లక్షలు బలవంతంగా శ్రీదేవి తీసుకుంది. జనవరిలో మరో రూ.15 లక్షలు కావాలని డిమాండ్ చేసింది. అందుకు అతడు ఇచ్చేందుకు నిరాకరించాడు. ఈ పరిణామంలోనే రూ.50వేలు అప్పుగా తీసుకునేందుకు నేరుగా వ్యాపారికి ఇంటికి వెళ్లింది. ఇక టీచర్ శ్రీదేవి టార్చర్ భరించలేక.. కుటుంబాన్ని గుజరాత్‌కు మార్చాలని నిర్ణయం తీసుకున్నాడు. అయితే పిల్లల బదిలీ సర్టిఫికేట్ కోసమని మార్చి నెల ప్రారంభంలో వ్యాపారి స్కూల్‌కు వెళ్లాడు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# హైదరాబాద్ మెట్రో అర్ధరాత్రి 12 వరకు..
# అమీర్‌పేట నుంచి అన్ని వైపులకు

మెట్రోరైలు ప్రయాణికుల సంఖ్య కొన్ని నెలలుగా స్థిరంగా కొనసాగుతోంది. నిత్యం ప్రయాణించే వారి సంఖ్య సగటున 5 లక్షలకు అటుఇటుగానే ఉంటోంది.ఈ సంఖ్య 7 లక్షలకు చేరాలనేది ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో లక్ష్యం. తద్వారా ఆదాయం పెరిగి నష్టాలను తగ్గించుకోవాలని సంస్థ భావిస్తోంది. అందుకు వేళల పొడిగింపు ద్వారా సంఖ్యను, ఆదాయాన్ని పెంచుకోవచ్చని చూస్తోంది. మెట్రోవేళలు పొడిగించాలని ప్రయాణికుల నుంచి ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. 24 గంటలపాటు మేల్కొని ఉండే నగరంలో కనీసం అర్ధరాత్రి 12 గంటల వరకైనా మెట్రోరైలు సేవలు అందుబాటులో ఉండాలని ప్రయాణికులు కోరుతున్నారు. దీనిపై సంస్థ రెండేళ్లుగా తర్జనభర్జన పడుతోంది. రైళ్ల రాకపోకలకు, ట్రాక్ నిర్వహణకు సమయం చాలదని ఇంతకాలం వెనకడుగు వేసినా.. తాజాగా ఏప్రిల్ 1 నుంచి వేళలను పెంచింది. నగరం నడిబొడ్డున ఉన్న అమీర్‌పేట స్టేషన్‌కు అర్ధరాత్రి 12 గంటలకు వెళ్లినా నాలుగువైపులకూ మెట్రో లభిస్తుంది. ఆలస్యంగా విధులు ముగించుకుని ఇంటికి చేరేవారికి, దూరప్రాంతాలు వెళ్లేవారికి, రాత్రి షిఫ్ట్‌లకు విధులకు హాజరయ్యేవారికి ఉపయోగకరంగా



## తెలుగు రాష్ట్రాలలో తొలిసారి సమంతకి గుడి..
## గతంలో ఎవరెవరికి కట్టారు..



అభిమానులు తమ అభిమాన స్టార్స్ పట్ల అమితమైన ప్రేమని పెంచుకుంటారు. అయితే ఒక్కొక్కరు ఒక్కో విధంగా ప్రేమని వ్యక్త పరుస్తుంటారు. కొందరు పాలాభిషేకాలు చేయడం, ఇంకొందరు వారి పేరుతో దాన ధర్మాలుచేయడం వంటివి చేస్తుంటారు. అయితే అభిమానం మరింత ఎక్కువైతే వారికి గుడులు కట్టి ఏకంగా పూజలు కూడా చేస్తుంటారు. గతంలో తమిళనాట హీరోయిన్స్ ఖుష్బు, నమితలకు గుడి కట్టారు అభిమానులు. అయితే అక్కడ సెలబ్రిటీలపై వారికి అభిమానం ఎక్కువ. అందుకే అప్పట్లోనే గుడులు కట్టారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పెద్ద స్టార్ హీరో, హీరోయిన్స్‌కి గుడులు కట్టిన సందర్భాలు చాలా తక్కువ. కాని తొలిసారి సందీప్ అనే వ్యక్తి సమంతకి గుడి కట్టి హిస్టరీ క్రియేట్ చేశాడు.

బాపట్ల జిల్లా ఆలపాడుకు చెందిన కార్ డ్రైవర్ సందీప్ సమంతకు వీర అభిమాని కాగా, ఆమెపై అతనికి ఉన్న అభిమానం గుడి రూపంలో చూపించాడు. తన ఇంటి ఆవరణలోనే గుడి కట్టి నిత్యం ఆమెకి పూజలు చేస్తున్నాడట. సమంత మంచి మనసుకి నేను ఫిదా అయ్యాను. ఆమె ఎందరికో ఎన్నో సహాయసహకారాలు అందజేస్తుంది. అందుకే నేను ఆమెకి

## అందరూ తెలుగువాళ్లే..!

'ఇది నా డ్రీమ్‌టీమ్. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో నటించాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది' అన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్నారు.'ఇది నా డ్రీమ్‌టీమ్. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో నటించాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది' అన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. అందరూ తెలుగు ఆర్టిస్టులు నటించిన పూరిపూర్ణమైన తెలుగు సినిమా ఇదని దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. కేవలం జాతకాలను మాత్రమే నమ్మకుండా మనం చేయాల్సిన పని చేయాలనే గొప్ప పాయింట్‌ను ఆవిష్కరించే చిత్రమిదని నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ అన్నారు.







# వందన వీడ్కోలు

భారత మహిళల హాకీ జట్టు క్రీడాకారిణి వందన కటారియా తన 15 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలికింది. దేశం తరఫున 320 మ్యాచ్‌లలో 158 గోల్స్ చేసిన వందన.. భారత మహిళా హాకీ జట్టుకు అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా గుర్తింపు దక్కించుకుంది. 2009లో సీనియర్ జట్టులోకి వచ్చిన వందన.. 15 ఏండ్ల కెరీర్‌లో భారత్ సాధించిన చరిత్రాత్మక విజయాల్లో కీలకపాత్ర పోషించింది. టోక్యో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన భారత జట్టులో ఆమె సభ్యురాలు. ఆ మెగా టోర్నీలో వందన హ్యాట్రిక్ గోల్స్ చేసి భారత్ తరఫున ఒలింపిక్స్‌లో ఈ ఘనత సాధించిన తొలి మహిళా ప్లేయర్‌గా రికార్డులకెక్కింది. ఆటకు వందన చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం ఆమెకు 2021లో అర్జున, 2022లో పద్మశ్రీ అవార్డులతో సత్కరించింది.

## వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టడానికి దమ్ము ఉండాలన్న రాజాసింగ్

వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలపాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లకు బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టడానికి దమ్ము ఉండాలని ఆయన అన్నారు.దేవాలయాలు, రైతులు, పేద ప్రజల భూములను వక్ఫ్ బోర్డు నోటీసు పంపించి కబ్జా చేసిందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డుకు భూములు ఇవ్వాలనే నిర్ణయాన్ని కేంద్రం తెచ్చిన బిల్లు ద్వారా ఆపవచ్చని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.శ్రీరామ నవమి సందర్భంగా శోభాయాత్రకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. ఈ నెల 6వ తేదీన ఆకాశ్‌పురి హనుమాన్ దేవాలయం నుంచి సుల్తాన్ బజార్ వరకు ఈ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.2010 నుంచి తన ఆధ్వర్యంలో శోభాయాత్ర జరుగుతోందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ పదిహేనేళ్లలో ఏ సంవత్సరం కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని గుర్తు చేశారు. ఈ శోభాయాత్రలో లక్షలాది మంది రామభక్తులు భక్తితో పాల్గొంటుంటారని, క్రమశిక్షణతో ఉంటారని తెలిపారు. ఈ శోభా యాత్రకు అనుమతి ఇవ్వాలని కోరారు.






## కస్టమర్ సపోర్ట్ చెయ్యని ఉద్యోగుల్ని తొలగించిన జొమాటో

ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. కస్టమర్ సపోర్ట్ అసోసియేట్‌స్‌గా పనిచేస్తున్న వారిని విధుల నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. నియామకాలు చేపట్టిన ఏడాదిలోపే ఈ తొలగింపులు చోటు చేసుకోవడం గమనార్హం.జొమాటో అసోసియేట్ యాక్సిలరేటర్ ప్రోగ్రాం ద్వారా ఏడాది క్రితం సుమారు 1,500 మందిని కస్టమర్ సపోర్ట్ విభాగంలో జొమాటో నియమించింది. తొలగించిన 500 మంది ఉద్యోగుల్లో చాలామంది పనితీరు సరిగా లేకపోవడం, సమయపాలన పాటించకపోవడం వంటి కారణాల వల్ల నోటీసు పీరియడ్ లేకుండానే తొలగించినట్లు తెలుస్తోంది. అయితే, వీరికి ఒక నెల వేతనాన్ని పరిహారంగా చెల్లించినట్లు సమాచారం.కస్టమర్ సపోర్ట్ విధానాలను ఆటోమేట్ చేయడంతోపాటు, వ్యయాలను తగ్గించుకునేందుకు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- AI)ను వినియోగించాలని జొమాటో యోచిస్తోంది. ఈ క్రమంలోనే 500 మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది.

## ఉపసంహరించుకున్న రూ.2వేల నోట్లపై
# ఆర్‌బీఐ కీలక ప్రకటన..!




రద్దు చేసిన రూ.2000నోట్లు మంగళవారం నాటికి 98.21 శాతం తిరిగి బ్యాంకులకు చేరాయని.. ఇంకా రూ.6,366 కోట్ల విలువైన నోట్లు మాత్రమే ప్రజల వద్ద ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఇండియా స్పష్టం చేసింది. 2023 మే 19న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2వేల నోట్ల చెలామణిలో నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపింది. నోట్లను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించిన రోజు వరకు రూ.2వేల నోట్ల మొత్తం విలువ రూ.3.56లక్షల కోట్లుగా రిజర్వ్ బ్యాంక్ పేర్కొంది. ర్చి 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరం తర్వాత రూ.6,366 కోట్లు ఇంకా మార్కెట్‌లోనే ఉన్నాయని.. ఇప్పటి వరకు నోట్లలో 98.21 శాతం తిరిగి వచ్చినట్లు రిజర్వ్ బ్యాంక్ పేర్కొంది. రద్దు చేసిన నోట్లను 2023 అక్టోబర్ 7 వరకు అన్ని బ్యాంకుల్లో రూ.2వేల నోట్లను డిపాజిట్ చేయడం లేదంటే మార్చుకునేందుకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత ఆర్‌బీఐ రూ.2వేల నోట్లను సేకరిస్తున్నది. సామాన్య ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుంచైనా, ఇండియన్ పోస్ట్ ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంక్ కార్యాలయాల్లోనూ రూ.2000 నోట్లను పంపి తమ బ్యాంకు ఖాతాలో జమ చేసుకునే అవకాశం ఇస్తున్నది. రూ. 2000 బ్యాంకు నోట్లు చట్టబద్ధమేనని ఆర్‌బీఐ పేర్కొంది.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారు.. ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దుశ్చర్య వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారు అని ఆమె అన్నారు.నేషనల్ మీడియా ఏఎన్ఐతో కవిత మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆమె పేర్కొన్నారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళవద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసింది. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. 397 ఎకరాలను ఇతర చోట యూనివర్సిటీకి ఇచ్చామని ప్రభుత్వం వితండవాదం చేస్తుంది. పరిశ్రమల ఏర్పాటు, భూముల విక్రయం ఆ 397 ఎకరాల్లో చేసుకోవచ్చు కదా..?

